# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



సోమవారం 03
జూన్ 2024 , పేజీలు 07


జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నిర్మల్ ,జూన్ 2,సూర్య మేజర్ న్యూస్**

ప్రజలందరి భాగస్వామ్యంతో జిల్లా అభివృద్ధికి పాటుపడదామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




అన్నారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా ఏ ఎస్పీ కాంతిలాల్ పాటిల్ లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు అమర వీరుల స్తూపానికి నివాళి అర్పించారు. ఆ తర్వాత పోలీసులు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసంగిస్తూ, తెలంగాణ ఉద్యమ తీరును గుర్తు చేస్తూ, స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పించారు. త్యాగధనులందరూ ప్రదర్శించిన ఉద్యమ స్ఫూర్తి మరువలేనిదని, వారందరి పోరాటాల ఫలితమే నేడు మనకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకునే భాగ్యం కలిగిందని అన్నారు. ప్రతీ ఒక్కరు అంకితభావంతో జిల్లా, రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఆ తర్వాత జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులచే నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ వేడుకల్లో ఆర్డీవో రత్నకల్యాణి, డీఆర్డీవో విజయలక్ష్మి, డీఈవో రవీందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, కళాకారులు, విద్యార్థులు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.అంతకముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి రాష్ట్ర అవతరన వేడుకల్లో పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోటు బుక్ లను అందజేసి చేసి, మిఠాయిలు పంచారు.

ఎన్నో పోరాట ఘట్టాలు, సంఘర్షణలతో

## సాధించుకున్న రాష్ట్రం "తెలంగాణ"

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

2లో



తెలంగాణ ప్రజలు పోరాడి

## సాధించుకున్న రాష్ట్రం ఇది

**- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**



2 లో

## విలువైన టేకు కలప పట్టివేత

**- అదుపులోకి ఇద్దరు దుండగులు,మరో ఇద్దరు పరారు**

**ఇచ్చోడ జూన్ 02 సూర్యా మేజర్ న్యూస్ :**

రహస్య సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు,సిరికొండ అటవి ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టి,విలువైన టేకు కలప తోపాటు ఇద్దరు దుండగులను అదుపులోకి తీసుకున్నారు.ఇచ్చోడ మండల కేంద్రంలోని అటవీ కలప డిపో కార్యాలయ ఆవరణలో జిల్లా అటవీ అధికారి( డి.ఎఫ్.ఓ.)ప్రశాంత్,భాజీ రావ్ పాటిల్, ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.గత ఇరువై సంవత్సరాల నుండి అటవీ శాఖకు నమ్మకస్తుడైన ఇన్ ఫార్మర్ ఇచ్చిన పక్క సమాచారం మేరకు,అటవి ప్రాంతంలో కలప నరికివేత కొనసాగుతుందని తెల్సుకున్న అధికారులు, సిరిచెల్మ ఎఫ్ఆర్ఓ గణేష్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ అమర్ సింగ్, ఎఫ్ బి ఓ బాగు బాయి, బృందంతో అటవీలో గాలింపు చర్యలు చేపట్టారు. సిరికొండ సెక్టర్ కంపార్ట్ నెంబర్ 189 , సాత్ మోరి బీట్ లో అటవీ అధికారులకు, నలుగురు దుండగులు, తారసపడ్డారని వారిని పట్టుకోబోగా ఇద్దరు పారిపోగా,మరో ఇద్దరిని పట్టుకోవడం జరిగిందని అన్నారు.వారి వద్ద నుండి బైక్, ఒక ఎడ్ల బండి, సుమారు రూ, 39,700 విలువైన కలప దుంగలు స్వాధీనం చేసుకోన్నారని సూచించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా కలప రవాణా చేస్తే..కఠినమైన చర్యలు, తీసుకుంటామని హెచ్చరించారు.ఏడు సంవత్సరాల కఠిన కారగార శిక్ష కూడా పడే ఆస్కారం ఉంటుందన్నారు.ఎవ్వరు కూడా కలప అక్రమ రవాణా జోలికి వెళ్లకూడదని అన్నారు.ఈ సమావేశంలో సిరిచెల్మ ఫారెస్ట్ రేంజ్ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్నో పోరాట ఘట్టాలు, సంఘర్షణలతో

# సాధించుకున్న రాష్ట్రం “తెలంగాణ”

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల ప్రతినిధి, జూన్02, సూర్య మేజర్ న్యూస్ :**

ఎన్నో పోరాట ఘట్టాలు, సంఘర్షణలతో సాధించుకున్న రాష్ట్రం “తెలంగాణ” అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్,డి.సి.పి. అశోక్కుమార్, జిల్లా అదనపు





కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు,ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్ &ఆర్) డి.చంద్రకళ, ఎ.సి.పి. ప్రకాష్లతో కలిసి జిల్లా కేంద్రంలోని బైపాస్రోడ్డులో గల అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన పోరాట వీరులకు నివాళులు అర్పించిన అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొని గౌరవ వందనం స్వీకరించి,మహాత్మాగాంధీ, డా.బి. ఆర్. అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాల వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు,సాయుధ పోరాట వీరులు, మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, కార్మిక సంఘాలతో కలిసి వచ్చిన రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో స్వరాష్ట్ర కాంక్షను వినిపించి సాధించుకున్న తెలంగాణ 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిందని తెలిపారు.ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిర్మాణాత్మక ప్రణాళికలతో అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు.రాష్ట్రంలోని అర్హత గల ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ ఫలాలు అందించేందుకు సంక్షేమాభివృద్ధి పథకాలు పకడ్బంధీగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం పారదర్శకంగా పని చేస్తోందని, అన్ని సామాజిక వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని ప్రాంతాలు, అన్ని రంగాలకు సమప్రాధాన్యత ఇస్తూ సమ్మిళిత సమగ్రాభివృద్ధి సాధన దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజలు పోరాడి

## సాధించుకున్న రాష్ట్రం ఇది

**- జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిది 02 జూన్ సూర్య మేజర్ న్యూస్**

ఎన్నో పోరాట ఘట్టాలు, సంఘర్షణలతో సమ్మిళితంగా సాగిన తెలంగాణ సాధన ఉద్యమంలో ఎందరో మహానుభావులు, సాయిధ పోరాట వీరులు, మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మిక సంఘాలతో కలిసి వచ్చిన రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో స్వరాష్ట్ర కాంక్షను వినిపించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఇదని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు .ఆదివారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను,కలెక్టర్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. అంతకుముందు చిల్డ్రన్ పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా అధికారులతో కలిసి నివాళులు అర్పించారు అనంతరం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్ థోత్రే మాట్లాడుతూ ..దేశ స్వాతంత్ర పోరాటం తర్వాత అంత సుదీర్ఘమైన ఉద్యమం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిందన్నారు. 10 వసంతాలు పూర్తి చేసుకొని 11వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను గ్రామస్థాయి నుండి జిల్లా కేంద్రం వరకు ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అప్పటి నిజాం నిరంకుశ పాలన విధానాలను వ్యతిరేకిస్తూ నిజాం పాలకులను ఎదిరించి పోరాడిన ఆదివాసి బిడ్డ, పోరాట యోధుడు కొమురం భీమ్ జిల్లా వాసి అని చెప్పడానికి గర్విస్తున్నానని అన్నారు.ఆదివాసి కళలలో గొప్పదైన గుస్సాడీ నృత్యాన్ని దేశ ప్రజలకు తెలిపిన జిల్లాకు చెందిన కనకరాజు గారిని పద్మశ్రీ వరించింది. ఈ సత్కారంతో ఆదివాసీల సంస్కృతికి మరియు జిల్లాకు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న అధికార యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు, వార్తలను ప్రజలకు చేరవేస్తున్న , ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు జిల్లా అభివృద్ధిలో తమ వంతు బాగా పంచుకుంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ముగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తాగే నీళ్లు కరువు

## ఆదివాసీలకు బావి నీళ్లే దిక్కు

**తలమడుగు,02 జూన్ సూర్య మేజర్ న్యూస్**

రెండు ఆదివాసి గిరిజన గ్రామాలు బావినీల్లే తాగుతున్నారు ఇప్పటికి అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరం.అధికారులకు మాకు నీళ్లు లేవని చెప్పినా కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదు నాయకులు సైతం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.ఎన్నికల సమయంలో అధికారులు ఓటు కచ్చితంగా వేయాలని మీ సమస్యలు తీరుతాయని ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్తుతిస్తూనే ఉన్నారు ఓటు మాకే వేయాలి మా పార్టీలకు వేయాలని ప్రతిరోజు రాజకీయ నాయకులు మా ఇళ్లల్లోకి వచ్చి ఓట్లు అడగడమే తప్ప మా తాతల జమాన నుంచి మా దగ్గర నుంచి ఓట్లు దండుకొని రాజ్యాలు ఏలుతున్న నాయకులు ప్రభుత్వ పనులు మా గ్రామంలో తూతూ మంత్రంగా చేస్తూ వెళ్లిపోతున్న అధికారులు మాకు నీళ్లు లేవు సార్ అన్న ఇప్పటికీ పట్టించుకోకపోవడం చూస్తుంటే ఆదివాసీలైనందుకు మాకు నోరులేని జీవుల చేస్తున్నారని ఆదివాసీలు బాధపడుతున్నారు. చెవులు వినపడని అధికారుల్ల మాటలకే తప్ప చేతులకి పనికిరాని నాయకులు మాటలు విని విని విసిగిపోయామంటూ తలమడుగు మండలంలోని పల్సి బి,పల్సి తాండ గ్రామంలో బావి నీళ్లే తాగడానికి దిక్కయ్యాయి ఎన్నో సంవత్సరాలుగా వీటిని నీళ్లు దొరకని రోజు నుంచి తాగుతున్నాం దానివల్ల మా ఆదివాసి కుటుంబాలు చెల్లాచెత్రులైపోతున్నాయి చిన్నపిల్లలు వృద్ధులు అనారోగ్యం పాలవుతూ ట్రీట్మెంట్ లేని వ్యాధులు వస్తూ మా నుండి ఎంతోమంది మా గ్రామస్తులు దూరమవుతున్నారని అయినా కూడా మా గ్రామాన్ని ఏ అధికారులు ఏ రాజకీయ నాయకులు పట్టించుకోకుండా ఉండడం సిగ్గుచేటని ఆ గ్రామ యువకులు వాపోతున్నారు. ఉదయం 4 గంటల నుంచి ఆ బావి దగ్గర గ్రామమంతా నీళ్ల కోసం లైన్ లు కట్టి ఒక్క బింద దొరుకుతే చాలు అని బ్రతుకుతున్న ఆదివాసి గూడాల్లో ఇంకెప్పుడు వాళ్ల బ్రతుకుల్లో మంచినీళ్లు అందిస్తారో లేదో అని భయంతో బ్రతుకుతున్నారు. అప్పుడప్పుడు మిషన్ భగీరథ వస్తున్న గత కొన్ని రోజుల నుంచి మిషన్ భగీరథ కూడా రాకపోవడం ఆదివాసీలకు తీరని దెబ్బనే చెప్పచ్చు ఇప్పటికైనా మండల అధికారులు మమ్మల్ని దయతలిచి మాకు తాగునీటి సౌకర్యం ఎలాగైనా కల్పించాలని ఆ గ్రామస్తులు వేడుకుంటున్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - ప్రగతి వైపు దూసుకెళుతోన్న సింగరేణి - రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగుల త్యాగం కీలకం - మందమర్రి ఏరియా జిఎం ఏ మనోహర్

**మందమర్రి టౌన్, జూన్ 2, సూర్య మేజర్ న్యూస్.**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం స్వరాష్ట్రంలో సింగరేణి ఎంతో పురోగతి సాధించి ప్రగతి వైపు దూసుకెళుతోందని, సింగరేణితో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ సంస్థ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని



సింగరేణి ఆధ్వర్యంలో ఆదివారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలోని శాఖలలో ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో ఏరియా జిఎం ఏ మనోహర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం రామకృష్ణాపూర్ సూపర్ బజార్ సెంటర్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం, రామాలయం చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మందమర్రి పట్టణంలోని ఏరియా జిఎం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి అనంతరం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై జెండా ఆవిష్కరించి, ప్రొఫెసర్ జయశంకర్, అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జీఎం మనోహర్ మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరించిందని వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకై సకల జనుల సమ్మెలో పాల్గొని, రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగుల త్యాగం కీలకమైనదన్నారు. దక్షిణ భారతదేశంలోనే బొగ్గు ఉత్పత్తి రంగంలో ఉత్పత్తి చేసినటువంటి అగ్రగామి సంస్థ సింగరేణి కాలరీస్ సంస్థ మన రాష్ట్రానికే కాకుండా పక్క రాష్ట్రాలకు సైతం బొగ్గు సరఫరా చేస్తూ ఇటు విద్యుత్ ఉత్పత్తికి, ఇతర పరిశ్రమలకి కావలసినటువంటి బొగ్గును అందిస్తూ ప్రత్యేకత చాటుతుందని అన్నారు. 2013-14 లో 50 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన సింగరేణి నాలుగు సంవత్సరాల్లో 70 మిలియన్ టన్నుల మైలురాయిని దాటి ఎంతో పురోగాభివృద్ధి సాధించిందని అన్నారు. బొగ్గు ఉత్పత్తి, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఇతర కార్యక్రమాల్లో మన వంతు బాధ్యతగా మనం అందరం కలిసికట్టుగా పనిచేయడం వల్ల సంస్థ పురోగతిని సాధిస్తున్నామని అన్నారు. సింగరేణి ఉద్యోగులు మరింత ఉత్సాహంతో పని చేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని జీఎం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఎండి ఆసిఫ్, ఎస్ అండ్ పిసి ఎస్ఎస్ఓ రవి, సింగరేణి అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగఫలమే రాష్ట్ర ఆవిర్భావం

**నిర్మల్ ,జూన్ 2, సూర్య మేజర్ న్యూస్**



అమర వీరుల త్యాగఫలమే నేటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని సెంట్రల్ గ్రంథాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకం ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ రాష్ట్ర భవిష్యత్తు నేటి యువత చేతిలోనే ఉంది. కావున యువత మంచి మార్గంలో నడుస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

## రాష్ట్ర సాధనలో సింగరేణియుల పాత్ర మరువలేనిది

**శ్రీరాంపూర్, జూన్ 2, సూర్య మేజర్ న్యూస్:**



నస్పూర్ కాలనీలోని తెలంగాణ తల్లి విగ్రహానికి శ్రీరాంపూర్ జిఎం బి. సంజీవరెడ్డి పూలమాలవేసి తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. సింగరేణి కార్మిక వాడల్లో ర్యాలీ నిర్వహిస్తూ జిఎం కార్యాలయం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీరాంపూర్ జిఎం బి. సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణియుల పాత్ర మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి ఉద్యోగులు, అధికారులు, కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయములో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**మంచిర్యాల టౌన్,జూన్ 2,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయము లో తెలంగాణ



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం (దశాబ్ది ఉత్సవం) ను ఆదివారం జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయము,మంచిర్యాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నల్లాల భాగ్యలక్ష్మి, గౌరవ ఛైర్పర్సన్, జిల్లా ప్రజా పరిషత్తు మంచిర్యాల,జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమములో వి.గణపతి,ముఖ్య కార్యనిర్వహణాధికారి,జిల్లా ప్రజా పరిషత్తు.మంచిర్యాల,అస్గర్ మొహియొద్దీన్, కోఫ్షన్ సభ్యులు,జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయ పర్యవేక్షకులు, జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

**టీఎన్జీవో భవనంలో...**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ను పురస్కరించుకొని టిఎన్జీవో భవన్ మంచిర్యాలలో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి జాతీయ పతాకావిష్కరణ చేసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న ప్రతి ఒక్క అమరవీరులను ఈ రోజు స్మరించుకోవాలని వారి త్యాగం వలనే తెలంగాణ వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లో భాగంగా ప్రతి ఒక్క ఉద్యోగి పాలుపంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు రాంకుమార్,తిరుపతి,కార్యవర్గ సభ్యులు మోషిన్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు - ఆదివాసి కాంగ్రెస్ జిల్లా ఛైర్మన్ కుడ్మెత విశ్వనాథరావు

**జైనూర్ జూన్ 02 సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం జిల్లా సిర్పూర్ మండలంలో ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ కుడ్మెత విశ్వనాథరావు ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు, అనే నినాదంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పోరాడి ఎంతోమంది అమరవీరుల ప్రాణాల త్యాగమే తెలంగాణ సిద్ధించిందన్నారు. ఎన్నో పోరాటాలను మరెన్నో ప్రాణాలు త్యాగాలు బతుకు కోసం భాష కోసం అలుగు పెరుగక సాగిన సమరంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించారు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమే అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి తోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలుపుద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆత్రం కాశిరామ్, సుద్దాల శ్రీనివాస్,కుమ్ర దేవిదాస్,సీనియర్ నాయకుడు ఆత్రం లచ్చు పటేల్,షేఖ్ అరీఫ్ తదితరులు పాల్గొన్నారు



## తాత్కాలిక పరిష్కారం వద్దు
# శాశ్వత పరిష్కారం కావాలి

**తలమడుగు,02జూన్,సూర్య మేజర్ న్యూస్**




ఆదివాసి కష్టాలు ఎంతో కొంత తీర్చడానికి స్థానిక పంచాయతీ కార్యదర్శి లు పల్సి కే పల్సి బి గ్రామాలలో నీటి సమస్య ఉన్న కారణంగా వారికి తాత్కాలికంగా ట్రాక్టర్లతో ఒక్కో బింద నీళ్లు ఇవ్వడం జరిగింది. కానీ మాకు ప్రతిరోజు నీళ్లతో సమస్య ఉంటుందని మాకు శాశ్వత పరిష్కారం ఇస్తేనే మా ఆదివాసి గూడాలు అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని అధికారులు నాయకులు మా మొరను పట్టించుకుని మా సమస్యను తీర్చాలని వేడుకుంటున్నారు.



సూర్య
సోమవారం 03 జూన్ 2024

# చంద్రవెల్లిలో యూరియా కలిసిన నీళ్లు తాగి 18 గొర్రెలు మృతి

## - రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం - తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత పాడి రైతు వినతి

**బెల్లంపల్లి, జూన్ 2, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామ సమీపంలో ఓ రైతు పొలంలో ఈ సంఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ఉదయం 8 గంటల ప్రాంతంలో పాడి రైతు తమ గొర్రెల మందను మేపేందుకు చంద్రవెల్లి గ్రామ శివారులోకి తీసుకు వెళ్ళాడు. గొర్రెలకు నీళ్లు పెట్టేందుకు సమీపంలో ఉన్న చాకెపల్లి గ్రామానికి చెందిన రైతు కందుల సత్తయ్య పొలం వద్దకు వెళ్లి గొర్రెలకు నీళ్లు పట్టేందుకు మోటార్ వేశాడు దీంతో వచ్చిన



నీళ్ల ను గొర్రెలు త్రాగడంతో వాటిలో 18 గొర్రెలు అక్కడి అక్కడి కక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలాన్ని తాళ్ల గురజాల ఎస్సై జి నరేష్, మండల. పశు వైద్యాధికారి పావని లు పరిశీలించారు. పొలం వద్ద పంపు మోటారు వద్ద మూడు పాత యూరియా బస్తాలు ఉన్నాయి. మోటారు వేయడంతో వచ్చిన నీళ్ల కు బస్తాలు తడిసిన నీళ్లను త్రాగడం తోనే గొర్రెలు మృతి చెందాయని పశు వైద్యాధికారి వివరించారు. ఈ సంఘటనతో పాడి రైతు కు దాదాపు రూ" 2 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు పశు వైద్యాధికారి పేర్కొన్నారు.

# పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించిన,మాజీ ఎంపీ నగేష్



**బోథ్ జూన్ 02 సూర్య మేజర్ న్యూస్,**
బోథ్ నియోజకవర్గంలోని,నేరడిగొండ మండలం వడూర్ గ్రామానికి చెందిన,మాజీ ఉప సర్పంచ్ షేక్ ఫయ్యాజ్ ఇటీవల చెట్టు పై నుండి కింద పడ్డ ఘటనలో గాయాలు కాగా,విషయం తెల్సుకున్న మాజీ ఎంపీ గోడం నగేష్,ఆదివారం బాధిత కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఆరోగ్య బాగుగోలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అరేపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ కమల్ సింగ్,తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెల్సుకున్న, ఆయన బాధిత కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. మృతి పట్ల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట సీనియర్ నాయకులు గాదె శంకర్, తిత్రే నారాయణ సింగ్,రాజేశ్వర్,తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే నివాసంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**మంచిర్యాల టౌన్, జూన్ 2, సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే కోకిరాల ప్రేంసాగర్ రావు నివాసం వద్ద కాంగ్రెస్ పట్టణ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, బైపాస్ రోడ్డు వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అనంతరం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన మంచిర్యాల నాయకులు,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు.

**భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ...**



మంచిర్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల కృష్ణ మూర్తి,సీనియర్ నాయకులు కర్రే లచ్చన్న, మంచిర్యాల అసెంబ్లీ కన్వీనర్ తోట మల్లికార్జున్, అమిరిషెట్టి రాజు, ఆరెందుల శ్రీనివాస్ నాగుల రాజన్న, దుర్గ ప్రసాద్, కలవచెర్ల అనిల్, కామెర అర్జున్, ఆర్నకొండ శ్రీనివాస్,ఎల్కపల్లి పవన్, తరుణ్, శివ శంకర్,తదితరులు పాల్గొన్నారు.

**తలమడుగులో...**



తెలంగాణ ప్రజల ఎన్నో రోజుల కల ఈరోజు నెరవేరిన రోజు కాబట్టి ఇది తెలంగాణ ప్రజలకు ఓ పండగ లాంటి రోజని మండల జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా త్రివర్ణ పతాకాన్ని ఎగరేస్తూ ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్ జడ్పిటిసి గోక గణేష్ తాసిల్దార్ రాజ్ మోహన్ ఎంపీడీవో శేఖర్ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి సొసైటీ చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి ఎంపీటీసీ చంటి, సీఈవో శ్రీనివాస్ డాక్టర్ దూదూరం సెక్రెటరీ అశోక్ ప్రభుత్వ ఉద్యోగులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బోథ్‌లో..**
అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,బోథ్ నియోజకవర్గ నాయకులు,అన్నారు.తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆదివారం బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా బోథ్, నేరడిగొండ, ఇచ్చోడ,సిరికొండ,బజార్ హత్నూర్,గుడి హత్నూర్,తలమడుగు,తదితర మండలాల తోపాటు,గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఆయా మండలాల ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,కళాశాలలు,గ్రామ పంచాయతీ కార్యాలయాల,వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.అంతకు ముందు మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ,తెలంగాణ అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ కలను సాకారం చేసిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లిలో...**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో హరికృష్ణ, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ఎ.రవికుమార్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత, తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కే వై ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య, విద్యుత్ శాఖ డీ ఈ కార్యాలయంలో డీ ఈ బి.రాజన్న, ఇతర డివిజనల్ కార్యాలయాల్లో డివిజనల్ అధికారులు త్రివర్ణ పతాకాలు ఎగురవేసి తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం అవతరించిందని పలువురు అధికారులు పేర్కొన్నారు.

**బోథ్‌లో..**
బోథ్ మండల కేంద్రంలోనీ ఎంపిడిఓ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావాన్ని పురస్కరించకుని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు ఎంపిపి తుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం అయిన రోజు సమైక్య రాష్ట్రంలో దశాబ్దాల పాటు వివక్షకు గురైన ప్రాంతం. ఉద్యమ నాయకులు కేసీఆర్ నాయత్వములో,అమరవీరుల త్యాగం తో స్వరాష్ట్రాన్ని సాధించుకొని గత 10 ఎండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచింది మన తెలంగాణ అలాగే రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

## తెలంగాణ పునర్నిర్మాణానికి బాటలు వేద్దాం:
## - బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి

10 సంవత్సరాలు దొరగడిలో బందీ అయిన తెలంగాణ ప్రజల ఆశయాలను ఆకాంక్షలను ముందుకు తీసుకువెళ్లి తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం అవ్వాలని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి పిలుపునిచ్చారు ప్రత్యేక రాష్ట్రంలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర వైభవాన్ని సూచించే విధంగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆమోదించుకున్నామని, అట్లాగే తెలంగాణ అమరవీరుల ఆశయాలను గుర్తుండే విధంగా వారిని గౌరవించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కవులకు కళాకారులకు ఉద్యమకారులకు గుర్తింపు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోకాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారికి తెలంగాణ ప్రజానీకం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

సూర్య

సోమవారం 03 జూన్ 2024



# స్థానిక పోరుపై సందిగ్ధం

**- పంచాయతీ ఎన్నికలకు ఇటీవల సర్వం సిద్ధం చేసిన అధికారులు - ఆ తర్వాత ముందుకు సాగని ప్రక్రియ - ప్రత్యేకాధికారుల పాలనలో జీపీలు - కొత్త రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం - జిల్లాలో 474 గ్రామ పంచాయతీలు**

**బోథ్ జూన్ 02 సూర్య మేజర్ న్యూస్**




గడువు తీరిన గ్రామపంచాయతీ పాలక వర్గాల ఎన్నికలకు ఇప్పట్లో ముహూర్తం కుదిరేలా లేదు. ఈ జూన్లో పంచాయతీ ఎన్నికలు ఉంటాయని సీఎం రేవంత్రెడ్డి గతంలో ప్రకటించినా.. ఆ దిశగా అడుగులు పడడం లేదు. గత ఫిబ్ర వరి 1న పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఆ సమయంలో ఈసీ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎన్నికల సామగ్రి సిద్ధం చేశారు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికలు రావడంతో పంచాయతీ ఎఎన్నికలు జూన్లో నిర్వహిస్తారని అంతా భావించారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు కొనసాగిస్తారా..మారుస్తారా.. అనే చర్చ అంతటా జరుగుతోంది.మరోవైపు బీసీ జనగణన చేసిన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ వస్తోంది. దీంతో పంచాయితీ ఎన్నికలకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అదిలాబాద్ జిల్లాలోని 474 పంచాయతి పాలక వర్గాల గడువు ముగియడంతో ప్రస్తుతం కార్యదర్శుల పాలన కొనసాగుతోంది.గత ఐదేళ్ల పాటు పాలక వర్గాలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాయి. పాలక వర్గాల పదవీ కాలం ఈ ఏడాది ఫిబ్రవరి 1 తో ముగిసింది.దీంతో అప్పటి నుంచి పంచాయతీ కార్యదర్శులే ప్రత్యేక కాధికారులుగా పాలన బాధ్యతలు చేపట్టారు. జిల్లాలో 474 గ్రామ పంచాయతీలకు కార్యదర్శులు బాధ్యతగా వ్యవహరిస్తున్నారు. గత నాలుగు నెలలుగా వీరి పర్యవేక్షణలోనే గ్రామాల్లో పాలన సాగుతోంది.

**ఎన్నికలకు ఏర్పాట్లు చేసినా..**

గతేడాది డిసెంబర్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు కూడా నిర్వహించాలని భావించింది. ప్రధానంగా గ్రామ పంచాయతీల పదవీ కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగుస్తున్నందున ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. పార్లమెంట్ ఎన్నికల అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రకటించారు.అలాగే రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్ కు ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా అధికారులు ఏర్పాట్లు కూడా చేశారు.ఎన్నికల సామగ్రి సిద్ధం చేశారు. బ్యాలెట్ బాక్సులు తదితర సామగ్రిని అందుబాటులో ఉంచారు. సర్పంచ్లు, వార్డు సభ్యుల రిజర్వేషన్ల వివరాలను కార్యదర్శుల ద్వారా రాష్ట్ర ఎన్నికల సంఘం సేకరించింది. ఆతర్వాత ఎన్నికలకు సంబంధించి ఎటువంటి కార్యాచరణ ముందుకు సాగలేదు.

**ఆశావహుల ఎదురుచూపు..**

గ్రామస్థాయి నేతలు పంచాయతీ ఎన్నికల సమరం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ జూన్లో ఎన్నికలు ఉంటాయనే ఉద్దేశంతో పోటీకి ఆయా పార్టీల నేతలు అన్నీ సిద్ధం చేసుకున్నారు. అయితే ఎన్నికలు మరికొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉండటంతో ఎప్పుడు జరుగుతాయోనని ఆరా తీస్తున్నారు. గతంలో సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులుగా ఉన్న వారితోపాటు కొత్త వారు కూడా పోటీకి ఉవ్విళ్లూరుతున్నారు. దీంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా పంచాయతీ ఎన్నికల చర్చే సాగుతోంది. బరిలో నిలబడేందుకు రాజకీయ పార్టీల మద్దతు కోసం ఆశావహులు తమ ప్రయత్నాల్లో మునిగారు.

**రిజర్వేషన్ల పీటముడితో..**

గ్రామ పంచాయతీ ఎన్నికలకు రిజర్వేషన్లు ప్రధాన అడ్డంకిగా మారాయి. 2019లో జీపీ ఎన్నికల సందర్భంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 గ్రామ పంచాయతీ చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారమే నాడు ఎన్నికలు నిర్వహించారు. దీని ప్రకారం రిజర్వ్ పంచాయతీలకు పదేళ్లపాటు ఒకే రిజర్వేషన్ ఉంచి ఎన్నికలు నిర్వహించే వెసులుబాటు కలిగింది. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఈ చట్టం ప్రాతిపదికగా ఎన్నికలు నిర్వహిస్తుందా.. లేక కొత్త చట్టం తెస్తుందా అనేది స్పష్టత రాలేదు. కొత్త చట్టాన్ని తీసుకొస్తే పంచాయతీతో పాటు వార్డుల రిజర్వేషన్లు కూడా మారుతాయి. మరోవైపు బీసీ గణన తదితర కార్యక్రమాలతో ఎన్నికలు ఆలస్యం అవుతాయనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

---

**జిల్లా కౌంటింగ్ పరిశీలకులుగా**

# హిమన్షు కుమార్ గుప్తా

**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 మే సూర్య మేజర్ న్యూస్**

లోక్‌సభ ఎన్నికలు-2024లో 001-ఆదిలాబాద్ (ఎస్.టి.) పార్లమెంట్ నియోజవర్గానికి మే 13న జరిగిన పోలింగ్‌కు సంబంధించి జిల్లాలో 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ (ఎస్.టి.)అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈ నెల 4న జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి కౌంటింగ్ పరిశీలకులుగా నియమితులైన హిమన్షు కుమార్ గుప్తా ఆదివారం జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు సాదర స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు.



---

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బెజ్జూర్,జూన్ 2,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ భూమేశ్వర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ డొకే రోజా రమణి,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విక్రమ్,అటవీ క్షేత్రంగా అధికారి కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ దయాకర్,మండలంలోని అన్ని గ్రామాల్లోనూ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అటవీ శాఖ కార్యాలయం ఆవరణలో ఎఫ్ఆర్ఓ దయాకర్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ప్రతి ఒక్కరు హరిత తెలంగాణకు పాటుపడాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాధవి,డిఆర్ఓ శ్రవణ్, ఎఫ్ఎస్ఓలు మల్లికార్జున్,శ్రీనివాస్,ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా,సిబ్బంది,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.





---

## అపూర్వం పూర్వ విద్యార్థుల కలయిక



**కడెం,జూన్ 2, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కొండుకూరులోని ఓ ఫంక్షన్ హాల్ లో కడెం మండలంలోని అంబర్పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2009-10 బ్యాచ్ పదవ తరగతి సభ్యులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ముందుగా వారితో పాటు చదువుకున్న మిత్రులు గతంలో మరణించడంతో వారికోసం ఒక నిమిషం పాటు మౌనాన్ని పాటించారు. అనంతరం వారు పాఠశాలలో చదువుకున్న సమయంలో జరిగిన తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

## గోండు భాషను రాజ్యాంగంలో చేర్చాలి

**కడెం,జూన్ 2,సూర్య మేజర్ న్యూస్ :**



గోండు భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని రాజ్ గోండు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఆత్రం రాజేశ్వర్ కోరారు. ఆదివారం రోజున కడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు అనేక సాంప్రదాయాలు ఆచారాలు గల గోండు తెగను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. గోండులకు ప్రత్యేక గుర్తింపు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజుగొండు సేవా సమితి నాయకులు శ్రీనివాస్,లక్ష్మణ్,భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్. :**

ఖానాపూర్ మండలంలోని నడింపల్లి గ్రామానికి చెందిన చిప్ప సతీష్ తండ్రి పేరు భీమన్న అను అతను మద్యం మత్తు లో జీవితం పై విరక్తి చెంది శనివారం రోజున రాత్రి ఇంట్లో ఒంటరి గా ఉన్న సమయం లో , ఇంట్లో కట్టే దూలం కి నైలాన్ త్రాడు తో ఉరి వేసుకొని చనిపోయాడని అతని తల్లి చిప్ప వెంకవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఖానాపూర్ ఎస్సై లింబాద్రి తెలిపారు.

## పిడుగు పాటుతో మహిళ అస్వస్థత

**వాంకిడి, జూన్ 2, సూర్య మేజర్ న్యూస్,**

మండలంలోని ఇందాని గ్రామానికి చెందిన ఓ మహిళ పిడుగుపాటుతో అస్వస్థతకు గురైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇందాని గ్రామానికి చెందిన దుర్గం విక్రుబాయి ఇంటి సమీపంలోని ఆదివారం మధ్యాహ్నం పిడుగు పడింది. పిడుగు శబ్దానికి భయపడిన విక్రుబాయి అస్వస్థతకు గురైంది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసిఫాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సూర్య

సోమవారం 03 జూన్ 024

# తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సింగరేణి కార్మికుల పాత్ర మరువలేనిది

**శ్రీరాంపూర్, జూన్ 2, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సింగరేణి కార్మికుల పాత్ర మరువలేనిదని, అ పోరాటాలలో సింగరేణి ఉద్యమకారుల పాత్ర చిరస్మరణీయమైనది అని, అందులో కీలక పాత్ర పోషించిన వారికి శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు అధ్యక్షతన ఆదివారం రోజున శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఉ 9:30 గం లకు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మలి దశ ఉద్యమంలో కీలకపాత్రను పోషించి, లాఠీలను లెక్కచేయకుండా కేసులు పెట్టి జైలుకు పంపిన, వెనుకడుగు వేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, సింగరేణి కార్మికులు చేసిన పోరాటాలు చిరస్మరణీయం అలాంటి పోరాటాలు మరువలేనివని అన్నారు. విద్యార్థి యువకులు నిరుద్యోగులు ఉద్యోగులు చేస్తున్న ప్రాణ త్యాగాలను చూసి వారి పోరాటాల్లో భాగస్వామ్య%శీ% కావాలని లాఠీలతో లడాయి చేసి పోరాటాలతో సింగరేణిలో సమ్మె సైరన్ మోగించి విద్యార్థి యువకుల ప్రాణ త్యాగాలు ఢిల్లీలో వినిపించే విధంగా ఉద్యమం యొక్క చరిత్ర ఢిల్లీలో సోనియమ్మకు తెలిసేలా చేసింది, సింగరేణి కార్మికులేనని వారి పాత్ర మరువలేనిది అది చిరస్మరణీయంగా నిలిచి ఉంటుందని అన్నారు. అలాంటి చరిత్ర గల సింగరేణి కార్మికులను గడిచిన పదేళ్లలో గత ప్రభుత్వాలు ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని కానీ ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సింగరేణిలో




కొత్తగా గనులు ప్రారంభించి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించడమైనది అని అన్నారు. జూనియర్ అసిస్టెంట్ టెస్ట్ లో పాసైన వారికి కాలయాపన చేయకుండా నియామక పత్రాలను సకాలంలో అందించారని అన్నారు. అలాగే ఆనాటి ఉద్యమకారులు చేసిన పోరాటాలను గుర్తు చేసుకోవడం జరిగింది. అప్పటి ఉద్యమకారులు తిరుపతి రాజు, తూమ్ జీవన్ రావు, పేరం రమేష్,ఏ సమ్మిరెడ్డి, కొలిపాక సమ్మయ్య,పోశం తిరుపతిరెడ్డి,పిన్నింటి మల్లా రెడ్డి,నీలం సదయ్య, సదానందం,శేషగిరి నూనె మల్లయ్య, తోట రాములును శాలువాతో సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఐ ఎన్ టి యు సి జాతీయ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కాగజ్నగర్ టౌన్,02జూన్,సూర్య మేజర్ న్యూస్ :**



కాగజ్ నగర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాల 1996-1997 బ్యాచ్ యొక్క పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్థానిక బట్టుపల్లి చౌరస్తాలో గల పటేల్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఇటీ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సత్కరించి వారి మధుర జ్ఞాపకాలను విద్యార్థులతో పాలుపంచుకున్నారు అనంతరం విద్యార్థులు ఒకరిని ఒకరికి పరిచయాలు చేసుకొని చదువుకునే రోజుల్లో జరిగే జ్ఞాపకాలను పాలుపంచుకున్నారు. అనంతరం పలు వినోద కార్యక్రమాలు నిర్వహించి ఆటపాటలతో డాన్సులు సైతంచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు సైతం తమ అనుభవాలను విద్యార్థులతో కొని ఆడారు. అనంతరం విద్యార్థులకు గుర్తింపుగా మొమెంటులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషోర్ కుమార్, వెంకటరమణ, స్వరూప రాణి, మరియు పలువురు ఉపాధ్యాయులు. విద్యార్థుల్లో భరత్ మహేష్ వేణుగోపాల్ వాజీ ఇసాక్ రామకృష్ణ పోచయ్య పలువురు విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

### రేషన్ షాపులలో

## సంయుక్త దాడులు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 2 మే సూర్య మేజర్ న్యూస్**



రెబ్బెనమండలంలోని రేషన్ షాప్ నెంబర్-4, రేషన్ షాప్ నెంబర్-22 షాపులలో ఆదివారం పోలీసులు, ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. వడ్డేపల్లి రాజమణి శ్రీపతి కి చెందిన షాప్ నంబర్-4 లో ఉండే బియ్యం స్టాక్ అంటే అదనంగా 9 క్వింటాళ్ల బియ్యం లభ్యం కావడం జరిగిందన్నారు. శంకర్ లాల్ జైస్వాల్ సంతోష్ జైస్వాల్ కు చెందిన షాప్ నంబర్-22 లో ఉండే బియ్యం స్టాక్ అంటే సుమారు 11 క్వింటాళ్ల బియ్యం అదనంగా లభ్యం కావడం జరిగిందన్నారు. లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకోవడం జరుగుతుందని సమాచారం రావడంతో సంయుక్తంగా వెళ్లి దాడులు నిర్వహించగా అదనంగా నిల్వ ఉన్న బియ్యం పట్టుబడినట్లు పోలీసులు పేర్కొన్నారు. దొరికిన బియ్యం సీజ్ చేసి నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారుల నుండి బియ్యం కొనుగోలు చేసినట్లు తమ దృష్టికి వస్తే డీలర్ షాప్ లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. ఈ దాడుల్లో రెబ్బెన సిఐ చిట్టిబాబు ,ఎస్ఐ చంద్రశేఖర్ ,ఎన్ఫోర్స్మెంట్ డీటీలు రాజ్ కుమార్, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.



### భాజాపా ఆధ్వర్యంలో

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**కాసిపేట, జూన్ 2 ,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలో భాజాపా మండల అధ్యక్షుడు సూరం



సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు ఎందరో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రసన్న, రెడ్డి బాలరాజు,ఉపాధ్యక్షులు పెద్దపల్లి శంకర్,నాయకులు సంతోష్, వనిత తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తెలంగాణ

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నేరడిగొండ, జూన్ 2, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో తెలంగాణ ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రోజున ఉదయం ఎంపీడీవో కార్యాలయం తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా జాతీయ జెండాను పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఎగరవేశారు, ఎంపీడీవో కార్యాలయంల తో పాటు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో, జాతీయ జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో, ప్రజా ప్రతినిధులు ఎంపీపీ రాథోడ్ సజన్ సంతోష్ రెడ్డి ఎంపీడీవో రాజ్వీర్ మండల వాసులు నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పిడుగు పాటుతో 31 జీవాలు మృతి



**కాసిపేట,జూన్ 2 , సూర్య మేజర్ న్యూస్**

పిడుగు పాటుతో 31 జీవాలు మృతి చెందిన ఘటన కాసిపేట మండలంలో జరిగింది. ఆదివారం మండలంలో వర్షం తో పాటు పిడుగులు పడ్డాయి. పిడుగు పాటుతో మండలంలోని ధర్మారావు పేట గ్రామంలో 17 గొర్రెలు, 14 మేకలు మొత్తంగా 31 జీవాలు మృతి చెందాయి. మృతి చెందిన వాటిలో అల్లంల పెద్ద మల్లయ్య - 7, బొద్దుల శ్రావణ్ - 13, ఉడతల మల్లేష్ - 7, బొద్దుల రాజన్న - 1,అల్లంల నగేష్ - 1,పార్వతి పెద్దిరాజు - 2 లు ఉన్నాయి. కాసిపేట పశువైద్యాధికారి డాక్టర్ తిరుపతి, డాక్టర్ శంకర్ లింగం, డాక్టర్ ధన్ రాజ్ సమక్షంలో పరిశీలించి పంచనామా చేశారు.

## విత్తన దుకాణాల్లో తనిఖీలు

**కాసిపేట,జూన్ 2, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ముత్యంపల్లి, కొండాపూర్ గ్రామంలోని పలు విత్తన దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారి వందన , కాసిపేట ఎస్ఐ ప్రవీణ్, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో స్టాక్ వివరాలు, విత్తన నిల్వలు పరిశీలించారు. ప్రతీ డీలరు రోజువారీ విత్తన లభ్యత,అందుబాటు వివరాలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. డీలరు అమ్మే విత్తనాల వివరాలు ప్రతీ రైతు వారీగా ప్రత్యేక రిజిస్టర్ లలో నమోదు చేయాలని, రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని,రోజువారీ స్టాక్ వివరాలు వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. కాలపరిమితి చెల్లిన విత్తనాలను అమ్మరాధని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ రమ్య పాల్గొన్నారు.



## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు



**రామకృష్ణాపూర్, జూన్ 02, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి జీ.ఎం ఎ. మనోహర్ హాజరై ఠాగూర్ స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, సూపర్ బజార్ సెంటర్‌లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, రామాలయం సెంటర్‌లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ.. ముందుగా పట్టణ ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు, సింగరేణితో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని ప్రాణాల త్యాగం ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కై సకల జనుల సమ్మెలో పాల్గొని రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగుల పాత్ర కీలకమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఇప్పటికీ 10 సంవత్సరాలు గడిచిందని ఈ కాలంలో సింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులు మరింత ఉత్సాహంతో సంస్థ యొక్క అభివృద్ధికి తోడ్పాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచెస్ సెక్రెటరీ అక్బర్ అలీ, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, జిఎం సేఫ్టీ బిపిఎల్ రీజియన్ రఘుకుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ డివైపిఎం ఎండి ఆసిఫ్, రెస్క్యూ ఇంచార్జ్ రామ్మోహన్ పాల్గొన్నారు.

## పురపాలక సంఘం కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్, జూన్ 02, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమును పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేయబడిన ఆదేశముల ప్రకారముగా క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయములో చైర్ పర్సన్, జంగం కళ జాతీయ పతాకావిష్కరణ గావించడము జరిగినది. ఈ కార్యక్రమము మున్సిపల్ కమిషనర్ ఎన్. మురళి క్రిష్ణ, వైస్ చైర్మన్ అర్రం విద్యా సాగర్ రెడ్డి, గౌరవ కౌన్సిల్ సభ్యులు, గౌరవ కో %-% ఆప్షన్ సభ్యులు, పి. కృష్ణ ప్రసాద్, రెవెన్యూ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

**గుడిహత్నూర్‌లో...**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ కేంద్రే జ్ఞానోబా, పోలీస్ స్టేషన్ లో ఎస్సై సయ్యద్ ఇమ్రాన్, పశు వైద్యశాలలో డా రాథోడ్ జీవన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా శ్యామ్ సుందర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ రేవతి, గుడిహత్నూర్, మన్నూర్ పీఏసిఎస్ లో చైర్మన్లు ముండే సంజీవ్,కరాడ్ ప్రకాష్ తదితర కార్యాలయాల్లో, జీపీ లలో జాతీయ జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్, ఎంపిడిఓ మహ్మద్ అబ్దుల్ హై, తోషం ఎంపీటీసీ సాగిర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

### - సోనియాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం

**లక్షెటిపేట,సూర్య మేజర్ న్యూస్**

దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, తెలంగాణాలో కాంగ్రెస్ సర్కార్ ప్రజా పాలన అందిస్తుందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తున్నామని డీసీసీ ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం సోనియా గాంధీ చిత్ర పటానికి కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. అనంతరం ఉద్యమంలో పాల్గొన్న సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ సందర్భంగా



అయన మాట్లాడుతూ సర్వేలన్నీ బీజేపీకి బయపడి బీజేపీకి అనుకూలంగా సర్వే రిజల్ట్స్ ను మార్చాయన్నారు. దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం అనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికి పదేళ్లు పూర్తయిందని, దీంతో తెలంగాణ అంతటా దశాబ్ది ఉత్సవాల సందడి నెలకొందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను అవమాన పరచడం తప్ప చేసిందేమి లేదని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వాళ్లను కేసీఆర్ అందలం ఎక్కించారని మండి పడ్డారు. ఉద్యమ కారుల పాపము ఊరికే పోదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి అరిఫ్, మండల అధ్యక్షుడు పింగళి రమేష్, ఎంపీపీ అన్నం చిన్నాన్న మంగ, కౌన్సిలర్ సురేష్ నాయక్, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, బియ్యాల తిరుపతి నడిమెట్ల రాజన్న, తోట రవి, గుత్తికొండ శ్రీధర్, నవాబ్, ఉత్తురి రవీందర్, వెంకటస్వామి గౌడ్, హాజీ, మడిపెల్లి స్వామి, రాజేష్ పుల్లూరి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...**

పదవ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటనికి పాలాభిషేకం చేయటం జరిగింది. ఎన్నో ఏళ్లుగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించి దశబ్దాల కల అయిన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మధుర స్మృతులను గుర్తుతెచుకుంటూ, అమరులైన వీరుల ప్రాణ త్యాగలను ఘనంగా స్మరించుకుంటూ రామకృష్ణాపూర్ అమర వీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నంటీ రఘునాథ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య , మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ వైస్ చైర్ పర్సన్ ఎర్రం సాగర్ రెడ్డి, సీనియర్ నాయకులు అబ్దుల్ అజీజ్ , యాకూబ్ అలీ,మహంకాళి శ్రీనివాస్, నీలం శ్రీనివాస్ గౌడ్, గోపు రాజం ,కౌన్సిలర్ పానస రాజు ,పుల్లూరి సుధాకర్, బింగ్ శివ కిరణ్, కట్లా రమేష్ , గోపతి బానేశ్ , మెట్టా సుధాకర్ ,నేరెళ్ళ చేంద్రయ్య,మోకానపల్లి రామకృష్ణ,అఫ్జల్ లాడెన్ , పలిగిరి కనకరాజు ,నక్క శ్రీనివాస్ ,కనకం వెంకటేశ్వర్లు ,బత్తుల వేణు, రేశవెన మల్లేష్ ,గూడ సత్తయ్య,బైరా మల్లేష్ , పుల్లూరి కళ్యాణ్,రచర్లా సరేశ్ , ఎండి అజీజ్,కుర్మా మహేందర్,మీసా కుమార్,మేకల శ్రీనివాస్, సత్యపల్, సురేందర్, సుగునకర్, పల్లె దినేష్, గంగాధరి చంద్ర మోహన్, రాజేందర్ ,మల్లేష్, సర్వర్ మంద సమ్మయ్య, బత్తుల శ్రీనివాస్ ,గండి కుమార్ గంపల వీరాస్వామి, బాలకృష్ణఉత్తయ్య, అక్కల లచ్చయ్య, మహిళ నాయకురాళ్ళు సునీత, శారద, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



## ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

**ఖానాపూర్ రూరల్ ,జూన్ 2,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో అంగ రంగవైభవంగా నిర్వహించడం జరిగింది ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలలో భాగంగా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు నేడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి అనంతరం మిఠాయిలు పంచుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయానంద్, మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,మండల జనరల్ సెక్రటరీ షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ మజీద్, కౌన్సిలర్ అంకం రాజేందర్, మైనార్టీ సెల్ మండల మరియు పట్టణ అధ్యక్షులు సలీం ఖాన్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ శౌకత్ పాషా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల్ల గంగ నరసయ్య మాజీ మండల పరిషత్ వైస్ చైర్మన్ తోట సత్యం, మాజీ సర్పంచ్ నేరెళ్ల సత్యనారాయణ,మస్కాపూర్ విలేజ్ ప్రెసిడెంట్ అడ్వాల శంకర్, ఉప సర్పంచ్ దోనికెని సాగర్, బాదనకుర్తి అధ్యక్షులు సజ్జు, నాయకులు మాదిరే సత్యనారాయణ,బక్క శెట్టి కిషోర్, గోవింద్,శ్రీపాద శేషాద్రి,జహీర్, మాసుల లక్ష్మి నరసయ్య, రామోజీ శ్రీనివాస్, గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్, అయ్యూబ్, ద్యావతి రాజేశ్వర్, చింతపండు రవి, భాశెట్టి శివ, రాజన్న,జూని కుమార్, నయీమ్, జియా,భాస్కర్ , తుమ్మనపల్లి లక్ష్మణ్, నరసయ్య, రాజు, సంతోష్ బాల సంకుల రాజేందర్, మైసా శ్రీనివాస్, బావాపూర్ హరీష్, ఎడ్ల రాజేందర్, గంగారెడ్డి, మారుతి మరియు ఖానాపూర్ పట్టణ మండల నాయకులు పాల్గొన్నరు.

## ఘనంగా ముగిసిన తెలంగాణ అవతరణ దినోత్సవ సంబురాలు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**మందమర్రి టౌన్, జూన్ 2, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు సింగరేణి పాఠశాల మైదానంలో భారీ ఏర్పాట్లతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఏరియా జీఎం ఎ మనోహర్, సవితా మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను, సమ్మెలో పాల్గొని పోరాటం చేసిన సింగరేణి కార్మికుల పాత్రను గుర్తు చేస్తూ దేశంలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణ సాధించిన అనంతరం సింగరేణి కాలరీస్ కంపెనీ అద్భుతాలను సృష్టించిందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఉత్తమ స్టాల్స్, ఆవిర్భావ ఏర్పాట్లకు ఎంతో శ్రమించి వేడుకల విజయానికి కృషి చేసిన సివిల్, వర్క్ షాప్ వారిని, ఏరియాలో ఉత్తమ కార్మికులను సన్మానించి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఎండి ఆసిఫ్, సింగరేణి అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## స్టాల్స్ నిర్వాహకులను నిరాశపరిచిన వాన

ఎన్నో రోజులుగా ఉక్క పోతతో సతమతమవుతున్న ప్రజలకు ఆదివారం కురిసిన వర్షంతో కాస్త ఉపశమనం కలిగినప్పటికీ, రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు నిర్వహిస్తున్న వేల ఆదివారం మధ్యాహ్నం తీవ్రంగా వీచిన గాలితో పాటు వర్షం రావడంతో సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా సింగరేణి ఏరియా యాజమాన్యం ఏర్పాటు చేసిన స్టాల్స్ నేలమట్టం కావడంతో స్టాల్స్ నిర్వాహకులు కాస్త నిరుత్సాహానికి గురయ్యారు. లాభం పక్కన పెడితే పెట్టిన పెట్టుబడి కూడా పోయిందని చింతిస్తూ, చేసేది ఏమీ లేక వెను తిరిగారు స్టాల్స్ నిర్వాహకులు. సాయంత్రం వరణుడు కరునిచడంతో సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల ప్రధానం యధావిధిగా జరిగాయి.

